www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -346 మంగళవారం 24 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మాది స్మార్ట్ గవర్నెన్స్

## శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి


- హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి
- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్



**హైదరాబాద్,మార్చి 23 ప్రజావినికిడి**

ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది

మిగతా 2లో.




# 5 రోజులు యుద్ధాన్ని ఆపేస్తున్నాం

- : డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన
- 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- ఇరాన్, అమెరికా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడి
- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నామని ప్రకటన

**న్యూఢిల్లీ,మార్చి 23 ప్రజావినికిడి**

పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు.

మిగతా 2లో.



# యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి 23 ప్రజావినికిడి**

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొ చ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా

మిగతా 2లో.





2లో.

# రైలు ప్రమాదాలకు కవచ్ అడ్డుకట్ట..

- కీలక మార్గంలో సేవలు ప్రారంభం
- ఢిల్లీ-హౌరా కారిడార్‌లో అందుబాటులోకి వచ్చిన 'కవచ్' వ్యవస్థ
- ప్రయాగ్‌రాజ్-కాన్పూర్ మధ్య 190 కిలోమీటర్ల మేర సేవలు ప్రారంభం
- ప్రమాదాలను నివారించి, గంటకు 160 కి.మీ. వేగాన్ని సాధ్యం చేసే టెక్నాలజీ

# బీజేపీ అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

## దశల వారీగా అసెంబ్లీ వద్దకు పార్టీ శ్రేణులు.. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్/మార్చి 23 ప్రజావినికిడి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో విఫలమైందంటూ సోమవారం బీజేపీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు దశల వారీగా పెద్దసంఖ్యలో అసెంబ్లీ వద్దకు చేరుకోగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది.

మిగతా 2లో.



# విద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల నిరోధక బిల్లుకు

## తెలంగాణ మంత్రివర్గం ఆమోదం

పేరెంట్స్ సామాజిక భద్రత బిల్లుకు ఆమోదం

తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకుంటే వేతనాల్లో కోత



2లో.

# ఫార్ములా-ఈ కేసులో ఏసీబీ చార్జిషీట్

## ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్‌కుమార్..



2లో.

# 'బియ్యం' రాజకీయం



- ఎగుమతులపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు..
- దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!
- సీబీఐ, ఐడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తిని అడ్వైజర్ గా ఎలా నియమించుకుంటారని హరీశ్ ప్రశ్న
- ఎగుమతులు 22,750 టన్నుల వద్దే ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్న
- హరీశ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్న ఉత్తమ్
- ఎగుమతుల్లో ప్రేమ్ చంద్ కు సంబంధం లేదని వ్యాఖ్య

**హైదరాబాద్ మార్చి 23 ప్రజావినికిడి**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.

మిగతా 2లో.



## 5 రోజులు యుద్ధాన్ని ఆపేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

"గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు.పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

మొదటి పేజీ తరువాయి

వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷–లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌస్ కమిటీ' వేయాలని డిమాండ్ చేసిన హరీశ్ రావు... ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు.ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటే తాము చేసే ఆరోపణలపై విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు.హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. ఇవన్నీ కేవలం నిరాధారమైన ఆరోపణలని, ప్రతిపక్ష నేతలు సిఫార్సు చేసిన వారికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ప్రస్తావించిన ప్రేమ్ చంద్ గార్గ్‌కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎటువంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా తెలంగాణ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారిక ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగానే ఎగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని, అయితే అక్కడ అన్ని దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ కేవలం తెలంగాణ బియ్యానికి మాత్రమే మినహాయింపు లభించిందని వివరించారు. కేవలం ఒక షిప్‌మెంట్ మాత్రమే కాకినాడ పోర్టులో నిలిచిపోయిందని, అంతకు మించి అక్రమాలు ఏవీ జరగలేదని మంత్రి సభలో స్పష్టమైన వివరణ ఇచ్చారు.

## రైలు ప్రమాదాలకు కవచ్ అడ్డుకట్ట..

**న్యూఢిల్లీ,మార్చి 23 ప్రజావినికిడి**

రైలు ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, వేగవంతంగా మార్చే దిశగా భారతీయ రైల్వే కీలక ముందడుగు వేసింది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ–హౌరా కారిడార్‌లోని ప్రయాగ్‌రాజ్–కాన్పూర్ సెక్షన్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ రైలు భద్రతా వ్యవస్థను సోమవారం విజయవంతంగా ప్రారంభించినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ప్రయాగ్‌రాజ్, కాన్పూర్ మధ్య సుమారు 190 కిలోమీటర్ల మార్గంలో ఈ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. రైలు నంబర్ 14163 ద్వారా ఈ వ్యవస్థను అమలులోకి తీసుకురాగా, జనరల్ మేనేజర్ స్వయంగా సుబేదార్‌గంజ్ నుంచి మనౌరీ స్టేషన్ వరకు ఫుట్‌ప్లేట్ తనిఖీ నిర్వహించి పనితీరును సమీక్షించారు. డివిజనల్, హెడ్ క్వార్టర్స్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'కవచ్' వ్యవస్థ, మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించడానికి రూపొందించబడింది. లోకో పైలట్ పొరపాటున రెడ్ సిగ్నల్ దాటినా, ఈ వ్యవస్థ ఆటోమేటిక్‌గా బ్రేకులు వేసి రైలును నిలిపివేస్తుంది. రైలు వేగాన్ని, సిగ్నళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతను నిర్ధారిస్తుంది. ఈ వ్యవస్థతో గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడపడం సాధ్యమవుతుంది.తొలి దశలో చౌరీ చౌరా ఎక్స్‌ప్రెస్‌తో సహా 8 జతల రైళ్లకు ఈ సేవలను అందిస్తారు. రాబోయే నెలల్లో వందే భారత్ సర్వీసులతో పాటు మరిన్ని రైళ్లకు దీన్ని విస్తరించనున్నారు. ఈ వ్యవస్థను ప్రారంభించడానికి ముందు, రైల్వే శాఖ విస్తృతమైన ట్రయల్స్ నిర్వహించింది. వ్యాప్–7 ఇంజిన్లు, ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు, 20 కోచ్‌ల వందే భారత్ రైలుతో ట్రయల్స్ జరిపి, విశ్వసనీయతను నిర్ధారించుకున్నారు. 20,000 కిలోమీటర్లకు పైగా ప్యాసింజర్ ట్రయల్స్ కూడా ఎలాంటి సమస్యలు లేకుండా విజయవంతంగా పూర్తిచేశారు.ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఢిల్లీ–ముంబై, ఢిల్లీ–హౌరా కారిడార్లలోని కీలక సెక్షన్లతో కలిపి 1,450 కిలోమీటర్ల మార్గంలో 'కవచ్' వెర్షన్ 4.0ను ఏర్పాటు చేశారు. 'మిషన్ రఫ్తార్'లో భాగంగా తదుపరి దశలో ఘజియాబాద్–తుండ్లా సెక్షన్‌లో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

## విద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల నిరోధక బిల్లుకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం

**హైదరాబాద్ మార్చి 23 ప్రజావినికిడి**

తెలంగాణ మంత్రివర్గం కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు బిల్లులకు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా విద్వేషపూరిత ప్రసంగాలు, విద్వేషపూరిత నేరాల నిరోధక బిల్లును (హేట్ స్పీచ్) మంత్రివర్గం ఆమోదించింది. మతసామరస్యానికి భంగం కలిగించే పోస్టులు, అల్లర్లు, ఘర్షణలను ప్రేరేపించే ప్రసంగాలను కట్టడి చేసేందుకు ఈ బిల్లును రూపొందించారు.దీనితో పాటు సామాజిక భద్రత, కార్మిక సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు పిల్లలు మద్దతుగా ఉండాలనే లక్ష్యంతో పేరెంట్స్ సామాజిక భద్రత బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. తల్లిదండ్రులను సరిగ్గా ఆదరించని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల వేతనాల్లో కోత విధించాలని నిర్ణయించారు. వారి వేతనం నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు నేరుగా తల్లిదండ్రులకు అందేలా చట్టం తీసుకురానున్నారు.ఎల్ అండ్ టీ నుంచి హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వపరంగా జరగాల్సిన లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్‌కు అప్పగించారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణనపై జస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిటీ సమర్పించిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం తీసుకువచ్చే బిల్లులకు ఆమోదం తెలిపింది.

# మాది స్మార్ట్ గవర్నెన్స్

మొదటి పేజీ తరువాయి

ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.అన్నారు.

### ఉద్యోగులకు రూ.1.20 కోట్ల బీమా

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రవేశపెట్టిన రూ.1.20 కోట్ల ప్రమాద బీమా పథకం దేశ చరిత్రలోనే చారిత్రక నిర్ణయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు సోమవారం అసెంబ్లీ హాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రూ.కోటి చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. యజమానిపై ఆధారపడిన జీవితాలు తారుమారవుతున్న తీరును గమనించిన తమ ప్రభుత్వం, మంత్రి వర్గంలో చర్చించి ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు.

తాము ప్రవేశపెట్టిన పథకాలు భవిష్యత్‌లో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా వాటిని అమలు చేసేలా పకడ్బందిగా రూపొందించామని సీఎం అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ముందుగా సింగరేణిలో ని 41 వేలమందికి, విద్యుత్ శాఖలోని 51 వేల మంది ఉద్యోగులకు అమలు చేశామన్నారు. నేటి నుంచి రాష్ట్రంలోని 7.57 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ పథకం వర్తిస్తుందని సీఎం ప్రకటించారు. సీపెక్ సర్వే ప్రకారం గుర్తించిన రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్)లో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ 2025 అక్టోబర్ 10న మరణించిన వరుస సురేష్, అలాగే మహబూబ్ నగర్ సర్కిల్ సివిల్ విభాగంలో ఆర్టిజన్‌గా పనిచేస్తూ 2025 ఏప్రిల్ 19న మరణించిన ముక్తార్ బేగ్ కుటుంబాలకు సీఎం ఈ సందర్భంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, మహ్మద్ అజహరుద్దీన్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

మొదటి పేజీ తరువాయి

మహిళా నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా.. వారు రోడ్డుపైనే బైఠాయించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసెంబ్లీ ముట్టడికి తరలివచ్చిన పార్టీ నాయకులను పోలీసులు నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించి సాయంత్రం విడుదల చేశారు. నాంపల్లి ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు ర్యాలీగా వచ్చి అసెంబ్లీ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యూహాత్మకంగా ఆటోలో అసెంబ్లీ వద్దకు చేరుకోగా.. పోలీసులు అదుపులోకి తీసుకుని పంజాగుట్ట స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు రాంచందర్‌రావుకు మద్దతుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ప్రభుత్వ చర్యను ఖండించారు.

### ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరు..

అక్రమ అరెస్టులతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాంచందర్‌రావుతోపాటు పార్టీ నాయకుల అరెస్టును ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా? పోలీసు బలగాలతో నడిపిస్తున్నారా? అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే అరెస్టు చేస్తారా? అని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 26 నెలలైనా ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని మరింత దివాళా తీయిస్తున్నారు తప్ప.. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేకుండా పోయిందని విమర్శించారు. కాగా, బీజేపీ నాయకుల అరెస్టును ఎంపీ ఈటల రాజేందర్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకరెడ్డి ఖండించారు.

### పోరాటం ఉధృతం చేస్తాం..

కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటం ఉధృతం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు, వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని, ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి కూడా ప్రజలకు చేరడం లేదని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప.. మిగతా గ్యారంటీలన్నింటినీ పక్కనబెట్టి, అమలు చేసినట్లు ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని వర్గాల వారికి ప్రత్యేక డిక్లరేషన్లు విడుదల చేసి, లక్షలాది కుటుంబాలను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా వందలాది మంది కార్యకర్తలను, మహిళలను, అక్రమంగా అరెస్ట్ చేశారని, జిల్లాల నుంచి వస్తున్న శ్రేణులను అడ్డుకున్నారని, అర్ధరాత్రి నుంచే నాయకులను

## ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై ప్రైవేటు బిల్లుకు అనుమతించండి

### స్పీకర్‌ను కలిసి నోటీసును అందజేసిన బీఆర్ఎస్ఎల్పీ..



**హైదరాబాద్, మార్చి 23 ప్రజావినికిడి**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతకోసం ప్రైవేటు మెంబర్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్షం కోరింది. సోమవారం కేటీఆర్ నేతృత్వంలో స్పీకర్‌ను ఆయన చాంబర్‌లో కలిసిన పార్టీ ఎమ్మెల్యేలు ఈ మేరకు నోటీసును ఇచ్చారు. ప్రైవేటు మెంబర్ బిల్లు ద్వారా ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు వీలు కలుగుతుందని, అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతినివ్వాలని స్పీకర్‌ను వారు కోరారు. అసెంబ్లీ కార్యదర్శికి కూడా ఈ బిల్లు తాలూకు నోటీసులను కేటీఆర్ అందజేశారు.

## ఫార్ములా-ఈ కేసులో ఏసీబీ చార్జిషీట్

### ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్‌కుమార్..

**హైదరాబాద్, మార్చి 23 ప్రజావినికిడి**

ఫార్ములా–ఈ కారు రేసు కేసులో కీలక అడుగు పడింది. నిబంధనలకు విరుద్ధంగా రూ.54.88 కోట్లను విదేశీ సంస్థలకు మళ్లించిన వ్యవహారంపై ఏసీబీ అధికారులు సోమవారం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అందులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఏ5గా యూకేకు చెందిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ) సంస్థను చేర్చారు. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా–ఈ కారు రేసుకు సంబంధించి ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని, విదేశీ సంస్థ అయిన ఎఫ్ఈవోకు చట్ట విరుద్ధంగా రూ.54.88 కోట్లను మళ్లించారంటూ ఏసీబీ గతంలో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే తాను ఆ నిధులు విడుదల చేసినట్టు.. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన అరవింద్‌కుమార్ ఏసీబీ విచారణలో వెల్లడించారు. తదుపరి దర్యాప్తు పూర్తి చేసిన ఏసీబీ తాజాగా కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 24 మార్చి 2026

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా జెకె శేఖర్ యాదవ్ ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సోమవారం తెల్లవారుజామున పోలీసు అధికారులు జెకె శేఖర్ యాదవ్ ని నివాసంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా అక్రమంగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు, ప్రతిపక్షాలకు స్వేచ్ఛ లేకుండా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారురానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో దానికంటే మిన్నగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అవలంబిస్తోంది. ఈ విషయాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారు. రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం వస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. అరెస్టు అయిన వారిలో జిల్లా స్పోక్స్ పర్సన్ సురేష్ రెడ్డి, జగద్గిరి నగర్ బస్తీ అధ్యక్షులు జగన్ ముదిరాజ్ , ముత్యాలు శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ క్యాంపు





**ప్రజావినికిడి,(వాజేడు):**వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్స్ చే ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు వాజేడు సర్పంచ్,ప్రజా ప్రతినిధులు రిబ్బన్ కటింగ్ చేసి క్యాంపు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు సర్పంచ్ స్వరూప, జిల్లా నాయకులు విక్రాంత్, ఉపసర్పంచ్ సుబ్బారాజు, గుమ్మడిదొడ్డి సర్పంచ్,భరత్ కుమార్, దూలపురం సర్పంచ్ యలం విజయలక్ష్మి, ప్రతినిధులు పాల్గొన్నారు మొత్తం 288,కి పరిక్షలు,చేసినట్టు వైద్యులు తెలిపారు ఈ హెల్త్ క్యాంపులోస్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ రాహుల్య (ఓబిఎస్&గైనకాలజీ)డాక్టర్ విశ్వకాంత్ (పిల్లల వైద్యులు )డాక్టర్.అనూష ( కంటి వైద్యులు )డాక్టర్.రవీంద్ర జ్యోతి (ఎముకల వైద్యులు) డాక్టర్.హరీష్ (దంత వైద్యులు) డాక్టర్ .మహేందర్ ఎంఓ, డాక్టర్.యోషిత ఎంఓ, డాక్టర్.జ్ఞానస, పిడిఎంఓసూర్యప్రకాష్ రావు, సిఎచ్ఓ, వెంకటరమణ,ఎచ్ వి కోటిరెడ్డి, ఎచ్ఈఓ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి మండల నాయకులు ముందస్తు అరెస్ట్




**ప్రజావినికిడి,(వాజేడు):మార్చి 23,**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అవినీతి,అరాచక, కమీషన్ల పాలనను నిరసిస్తూ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వాజేడు మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు, యాలం సుబ్బయ్యను హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి వద్దకు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జగపతిబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినట్లు ఆరోపించారు. అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లుఈ ఘటనపై బీజేపీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.

## శంకర్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్గా నియమితులైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకున్న షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముబారక్ అలీఖాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గాంధీభవన్ లో ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,పార్టీకి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం,కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అలాగే,శంకర్ అన్న ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

### -సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** భగత్ సింగ్, రాజు గురు,సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ మరియు భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు అలాగే సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి,మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్,ఛత్రపతి శివాజీ,అశ్వకుల్లా ఖాన్,భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు బాబుశాఖకార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి,రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ,మారెప్ప, సోమయ్య, సామెల్,ఆశప్ప ఇమామ్,బాబు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా లింగాల భూపాల్





**ప్రజావినికిడి, (ఘట్కేసర్):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా లింగాల భూపాల్ ఎన్నికయ్యారు . ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నూతన అధ్యక్షుడిగా లింగాల భూపాల్ (నమస్తే తెలంగాణ)ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా కుంటోళ్ల యాదగిరి (మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీనివాస్ రెడ్డి (సాక్షి),సంయుక్త కార్యదర్శిగా సల్లూరి నర్సింగ్ రావు (ప్రజాపక్షం), కోశాధికారిగా లంబ రాజు యాదవ్ (సూర్య) ఎన్నికయ్యారు . సలహాదారులుగా మేడబోయిన నర్సింహ్మా (వార్త), ఫొతేధార్ రామకృష్ణ (ఈనాడు),మేకల పద్మారావు (విశాలాంధ్ర)లను నియమించారు. ఎన్నికల ప్రక్రియను వి.గోవింద్ రాజ్, కె.శ్రీనివాస్ రెడ్డి లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానిస్తూ, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ సభ్యుల అభివృద్ధి, సంక్షేమానికి సభ్యులు అందరితో కలిసి ముందుకు వెళతామని అధ్యక్షుడు లింగాల భూపాల్ పేర్కొన్నారు.

### మక్కా మదీనాలో ప్రార్థనలు నిర్వహిస్తే

## దైవచింతలతో పాటు మనసుకు ప్రశాంతత...

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి సౌదీ ఎయిర్ లైన్స్ విమానంలో బయలుదేరిన ఉమ్రా బృందం..

### ఆల్ ఇండియా విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ..





**ప్రజావినికిడి, (శంషాబాద్):** మక్కా మదీనాలో ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతలతో పాటు మనసుకు ప్రశాంతంగా ఉంటుందని ఆల్ ఇండియా విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ అన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి సౌదీ ఎయిర్ లైన్స్ కు చెందిన విమానంలో ఇస్లామిక్ మతస్థులు ఆల్ విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్ర చేసుకోవడానికి 50 మందికి పైగా బయలుదేరారు. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్రంలోని తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ కర్నూలు వాసులు ఉన్నారు. యాత్రికులకు కుటుంబ సభ్యులు బంధుమిత్రువులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఫయాజ్ అలీ మాట్లాడుతూ,పుణ్యక్షేత్రాలను సందర్శించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని సంవత్సరానికి ఒక్కసారైనా మక్కా మదీనా లాంటి పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలని సూచించారు. మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతనతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ 15 రోజుల పాటు మక్కా మదీనాలలో ఉపవాస దీక్షలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తామన్నారు.

## రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం..

### రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందడుగు వేసి బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని తెచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఓబీసీ సెల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతోనే ముందుకు సాగుతుందని,అందులో భాగంగానే ప్రత్యేక ఓబీసీ సెంటర్ ఏర్పాటుచేసి తనకు అవకాశం కల్పించిందని అన్నారు. పార్టీ తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామీణ స్థాయిలో బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని పెంచి చట్టసభల్లో వారికి ప్రాధాన్యత లభించేలా, రాజ్యాధికారం చేకూరేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. బలహీన వర్గాల్లో పుట్టినప్పటికీ తాను 25 సంవత్సరాలుగా యాక్టివ్ పాలిటిక్స్ లో ఉన్నానని, ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నానంటే అది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశమేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో నాయకత్వ లక్షణాలను పెంచి సర్పంచులుగా, జడ్పిటిసిలుగా,ఎంపీటీసీలుగా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. బలహీనవర్గాలకు అధికారాన్ని ఇప్పించడం ద్వారా ప్రజాస్వామ్యం అపహాస్యం కాకుండా కాపాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# నర్కూడ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు..

## రెండవసారి ఏకగ్రీవంగా నర్కూడ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడిగా - చౌటా మహేష్ యాదవ్..





**ప్రజావినికిడి, (శంషాబాద్): మార్చి 23,** శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచెర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో నర్కూడ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నూతన కమిటీ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్,శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్, శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహా, మండల్ బీసీ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా,నర్కుడ
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్కుంట బాబు హాజరై నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా నర్కూడ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడిగా చౌటా మహేష్ యాదవ్ ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఉపాధ్యక్షులుగా లింగం శ్రీశైలం, మంకాల వినోద్ కుమార్ నియమితులయ్యారు.యువజన విభాగం అధ్యక్షుడిగా ఉదయ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సంతపురి రఘు, బీసీ సెల్ అధ్యక్షుడిగా గాజుల సతీష్, ఉపాధ్యక్షుడిగా బూర్కుంట రాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కే. ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బి. సుధాకర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల నాయకత్వం నూతన కమిటీకి బాధ్యతలు అప్పగిస్తూ, గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చింది. నూతన అధ్యక్షుడు చోటా మహేష్ యాదవ్ మాట్లాడుతూ,
రాబోయే రోజుల్లో నర్కూడ గ్రామంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అండగా ఉంటామని తెలిపారు.గత రెండు రోజుల క్రితం బూర్కుంట సతీష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన రాజేందర్ గౌడ్,జంగా చారి, బిజారపు అరవింద్, నరసింహ చారి, పాశం మురళి, కొండ అఖిల్, కమ్మరి రాజు, అఖిల్ చారి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

# షాద్ నగర్ లో ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్, రాజుగురు,సుఖదేవ్ ల 95వ వర్థంతి సందర్భంగా షాద్‌నగర్‌లో ఘన కార్యక్రమం నిర్వహించబడిందిఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.
వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్,రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.
భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష,ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు.
నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం,విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ,సామాజిక అసమానతలు,
ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ విద్య, వైద్యం,ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ



పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ, విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.
ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ, భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.
కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప మాట్లాడుతూ, నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టుడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి శ్రీ టీ మనోహర్ జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమన,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్,ఏఐ ఏడబ్ల్యూయు నాయకులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చవన్,జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్,యువసత్తా లక్ష్మణ్ కుమార్,సిఐటియు నాయకులు చంద్రమౌళి,ఐద్వా లక్ష్మి ,వివిధ ప్రజా సంఘాలు డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**పవిత్రమైన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి**

**హిందూ బంధువుల ఐక్యతతో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమము**

**హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రత్యేక వ్యాఖ్యాతగా ప్రముఖ సమాజ సేవకురాలు పట్నాల సావిత్రి.**





**ప్రజావినికిడి, (ఎల్బీనగర్):**
మార్చి 23,పవిత్రమైన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడు భవిష్యత్తు తరాలకు అందించాలనిహాయత్ నగర్ సూర్య నగర్ కాలనీ దేవాలయ ప్రాంగణంలో హిందూ బంధువుల ఐక్యతతో హిందూ సమ్మేళన కార్యక్రమము చాలా అద్భుతంగా జరిగింది ఈ కార్యక్రమానికి నన్ను ప్రత్యేక వ్యాఖ్యాతగా ఆహ్వానించారు హిందూ సమ్మేళనం సంచాలన సమితి సూర్య నగర్ బస్తి (హయత్ నగర్ కుంట్లూరు) వారి బృందానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. హిందూ సమ్మేళనం అనేది సనాతన ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక జాగృతి అలాగే హిందువుల ఐక్యత కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్), విశ్వ హిందూ పరిషత్ ( వీ హెచ్ పి ) వంటి సంస్థలు నిర్వహించే ఒక భారీ మతపరమైన సమావేశం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభించబడి ఈ వంద సంవత్సరాల ప్రయాణంలో అనేక ఎత్తుపల్లాలని చూసింది నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరము హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మత భావన ధర్మం పట్ల అంకిత భావం సేవా గుణం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ముఖ్య అతిథులుగా బీరజానంద స్వామీజీ శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు తొట్లపల్లి బ్రహ్మంగారిమఠం కడప జిల్లా నుంచి రావడం జరిగింది. ఈ సభలలో ఆధ్యాత్మిక విలువలు, సామాజిక సమస్యలు మరియు హిందూ సంప్రదాయాలపై మఠాధిపతుల వారి ఉపన్యాసాలు ప్రవచనాలు అద్భుతంగా జరిగాయి.వివిధ వర్గాల హిందువులను ఒకే తాటిపైకి తీసుకురావడం. ధర్మ పరిరక్షణ: సనాతన ధర్మం మరియు సంస్కృతిని కాపాడటం.సామాజిక చైతన్యం: హిందూ సమాజంలో నెలకొన్న సమస్యలపై మరియు నైతిక విలువలపై చాలా అద్భుతమైనటువంటి ప్రసంగాలతో కార్యక్రమం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలతో హిందూ సమ్మేళన మహోత్సవ కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగింది.


# నేడు అసెంబ్లీని ముట్టడించనున్న వడ్డెర సంఘం నేతలు



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెరులకు ప్రత్యేక బడ్జెట్, కార్పొరేషన్ ను ఏర్పటు చేస్తామని చెప్పి ఇప్పుడు మొండి చేయి చూపడం ఎంత వరకు సమంజసమని తెలంగాణ వడ్డెర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ధ్వజమెత్తారు.ఈ మేరకు రాష్ట్ర వ్యాప్త వడ్డెరులంతా కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దేరంగుల తిరుపతయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వడ్డెర సంఘం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వేయి కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంతే కాకుండా వడ్డెరులను బీసీ నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని అన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుంచపు దేవరాజు, వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల నగేష్, రాష్ట్ర కార్యదర్శి సంపంగి రామకృష్ణ, రాష్ట్ర కార్మిక సంఘ ఉపాధ్యక్షులు కొడదల అంజయ్య, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు చిలుకూరి ఇద్దయ్య, రంగారెడ్డి జిల్లా సలహాదారులు ఓర్సు వెంకట్రావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఒర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

## : ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వాణి దేవి




**ప్రజావినికిడి , (ఘట్ కేసర్):**వేసవి కాలం నేపథ్యంలో మంచినీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వాణిదేవి పేర్కొన్నారు . మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వాణిదేవి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ మేరకు ఘట్ కేసర్, ఎదులాబాద్ డివిజన్ లలో గత నెల రోజుల నుండి మంచినీటి సరఫరా లో అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం మల్కాజిగిరి పార్లమెంట్ అదహక్ కమిటీ మెంబర్ వేముల అశోక్ గౌడ్ నేతృత్వంలో డిప్యూటీ కమీషనర్ వాణిదేవి కి వినతిపత్రం అందజేశారు.కాగా ఘట్ కేసర్ సర్కిల్ లోని అన్ని డివిజన్ లలో మంచినీటి తో పాటు మౌళిక సదుపాయాల రూపకల్పన కోసం కృషి చేస్తామని డిప్యూటీ కమీషనర్ వాణిదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి రాజీవ్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# సామాజిక న్యాయ సాధనలో ముందుండి నడిచే నేత మన వీర్లపల్లి శంకర్

## షాద్ నగర్ సీనియర్ నాయకులు,మైనార్టీ నేత ఎం.డి. ఇబ్రహీం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుందని,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓబీసీ విభాగం చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించాడం హర్షించదగ్గ విషయమని సీనియర్ నాయకులు,మైనార్టీ నేత ఎండి ఇబ్రహీం కొనియాడారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో గాంధీభవన్లో సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓబిసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా ఆయనను మైనార్టీ నేత ఇబ్రహీం కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నేత ఇబ్రహీం మాట్లాడుతూ...సామాజిక న్యాయ సాధనలో శంకర్ అన్న ఎప్పుడూ ముందుంటారని, ఓబీసీ చైర్మన్‌గా ఆయన నియామకం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.శంకర్ అన్న నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక నేతలు,పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

**న్యూఢిల్లీ, మార్చి 23 ప్రజావినికిడి**
తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

## గాంధీభవన్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు
# శుభాకాంక్షల వెల్లువ

**శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గాంధీభవన్ లో ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,పార్టీకి,ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం,కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు.అలాగే,ఎమ్మెల్యే శంకర్ ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజా సమస్యల పై ప్రజావాణిలో ఫిర్యాదు





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (53) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 10, ఇతర శాఖలకు 43, మొత్తం 53 దరఖస్తులు అందాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

### ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ మార్చి 23 ప్రజావినికిడి**



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.
మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

**బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన నిందితుడు.. - హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన ఏసీపీ నారాయణ..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన మాట వినడం లేదని,ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు.హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31),అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది.శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి.వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది.భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు,ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు.మాయమాటలతో పిలిపించి.. ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు.ఆమె తన కుమార్తెతో కలిసి రాగా,తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు.అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి,బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు.దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని,రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు.
అతని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్,హత్యకు వాడిన రాయి,రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా కు వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం,ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్,రాజేశ్వర్,శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్, షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

# రిపోర్టర్ల ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించిన పోలీసులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలో తేదీ 22.03.2026 న సాయంత్రం సుమారు 04:00 గంటల సమయంలో గంగా భూయాన్ అనే టిప్పర్ డ్రైవర్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు వివరాలు ప్రకారం, 22.03.2026 న విట్యాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 200లో ఉన్న పొలం గట్టును చదును చేయమని ఆ భూమి యజమాని కిషన్ నాయక్ కోరగా,గంగా భూయాన్ ఆ భూమిని చదును చేసి వచ్చిన మట్టిని తన టిప్పర్ వాహనం నంబర్ టూ07ఖూ3031లో షాద్ నగర్‌కు తరలిస్తూ వస్తున్నాడు.
ఈ క్రమంలో పీర్లగూడెం గేట్ వద్ద నలుగురు వ్యక్తులు రెండు టూ వీలర్ వాహనాలపై వచ్చి టిప్పర్ వాహనాన్ని అడ్డగించారు. తాము ప్రెస్ రిపోర్టర్లు అని చెప్పుకుంటూ, 20,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే టిప్పర్‌ను సీజ్ చేస్తామని బెదిరించారు. అంతటితో ఆగకుండా డ్రైవర్ వద్ద ఉన్న రూ.5,500 నగదును బలవంతంగా తీసుకున్నారు. ఇంకా డబ్బులు కావాలని, డ్రైవర్ వద్ద లేకపోవడంతో అతని ఓనర్‌కు ఫోన్ చేసి 20,000 రూపాయలను తమ ఫోన్ నెంబర్‌కు పంపించాలని ఒత్తిడి చేశారు.
డబ్బులు పంపడంలో ఆలస్యం కావడంతో అనుమానం వస్తుందని భావించి,వారు టిప్పర్‌లో ఉన్న మట్టిని విట్యాల గ్రామంలోనే అన్‌లోడ్ చేయించి, అనంతరం టిప్పర్ వాహనాన్ని మరియు డ్రైవర్‌ను అక్కడే వదిలిపెట్టి వెళ్లిపోయారు.
ఈ ఫిర్యాదుపై షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఆ నలుగురు వ్యక్తులు.

1. వొగ్గుల రాజు యాదవ్, నివాసం: విట్యాల గ్రామం
2. ఆకులమోని జగన్, నివాసం: పీర్లగూడెం గ్రామం
3. బోయ శ్రీశైలం, నివాసం: గంగాధర్‌పల్లి గ్రామం
4. గడియ రాఘవేంద్ర గౌడ్,నివాసం: విట్యాల గ్రామం

అని గుర్తించారు.వీరిలో ఎవరూ ప్రెస్ రిపోర్టర్లు కాదని కూడా పోలీసులు నిర్ధారించారు.
ఈ విషయంపై షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,
పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# గ్యారంటీలు అడిగితే అరెస్టులా?

**అసెంబ్లీ ముందు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అరెస్ట్ -కాంగ్రెస్ నిరంకుశ పాలన కు పరాకాష్ట..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అసెంబ్లీ ముందు పోలీసులు దారుణంగా అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.రాంచందర్ రావు పిలుపు మేరకు నిర్వహించిన "చలో అసెంబ్లీ" కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ప్రశ్నించేందుకు వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకొని బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు.
ఈ సందర్భంగా పోలీసులు విచక్షణ కోల్పోయి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని లాగుతూ,బలవంతంగా పోలీస్ వాహనంలోకి తోసిన ఘటన తీవ్ర విమర్శలకు దారితీసింది.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీలు పూర్తిగా మోసమయ్యాయని ఆయన విమర్శించారు. మహిళలకు నెలకు ₹2500 ఆర్థిక సహాయం,పెన్షన్లు ₹2000 నుంచి ₹4000కి పెంపు,తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, రైతులకు హామీలు,ఫీజ్ రీయింబర్స్‌మెంట్,ఉద్యోగాలు,రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు అన్ని హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం కమిషన్ కరప్షన్ 3ఆర్ టాక్స్ ప్రభుత్వంగా మారిందని తీవ్రంగా విమర్శించారు.గ్యారంటీలు అమలు చేయమంటే అరెస్టులా? ప్రశ్నిస్తే నిర్బంధాలా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.అసెంబ్లీ ముందు జరిగిన ఈ ఘటనలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి నారాయణగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో"బీజేపీ అధ్యక్షుడు సౌద రమేష్,మండల అధ్యక్షుడు జనగం మహేష్,కరతాల్ కేశబోయిన శ్రీధర్,హైదరాబాద్ బిజెపి అధ్యక్షురాలు మాధవి,హిమాయత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బల్విందర్, బర్కత్‌పుర డివిజన నర్సింగ్ గౌడ్,సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌నందు భాయ్ హిమాయత్‌నగర్‌కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయిందని,ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అరెస్టులు, నిర్బంధాలతో బీజేపీని ఆపలేరని, ప్రజల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.





## విద్యార్థులకు గుడ్ల పంపిణీపై గరుకపాటి చేసిన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### :గంధమల్ల యాదిగిరి డిమాండ్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పేద విద్యార్థులను అవమానించిన వ్యాఖ్యలకు ప్రజల ముందు క్షమాపణ చెప్పాలి.
ఇటీవల పేద విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అత్యంత కీలకమైన మధ్యాహ్న భోజన పథకంపై,గుడ్ల పంపిణీపై గరుకపాటి నరసింహరావు చేసిన వ్యాఖ్యలను బహుజన సంఘర్షణ సమితి (బిఎస్ఎస్) తీవ్రంగా ఖండిస్తోందని, వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని,పేద విద్యార్థులకు అవమానించినందుకు ప్రజలకు క్షమాపణ చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధమల్ల యాదగిరి సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గరుకపాటి నరసింహరావు ప్రవచనాలు, ఆయన ముక్కుసూటితనం మూఢనమ్మకాలపై చేసిన విమర్శలు, స్త్రీలను తక్కువగా చూసే సంప్రదాయాలను ప్రశ్నించే తీరు. సమాజంలో చైతన్యం కలిగించే ఆ యన పాత్రను మేము గుర్తిస్తున్నామని అన్నారు. అదే వ్యక్తి పేద విద్యార్థుల విషయంలో ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం, ఆందోళనకరమని అన్నారు. గుడ్డును గాడిద గుడ్డు గా సంబోధిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎగతాళి చేయడం, పాఠశాల భోజనంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే బల్లలు పడక మరేం పడతాయి? అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు. గుడ్డు తిన్న పిల్లలు సోమరిపోతులు అవుతారు, చదువు తగ్గుతుంది అని వ్యాఖ్యానించడం పూర్తిగా ఆధారరహితం, బాధ్యతారాహిత్యమని అన్నారు. పేద కుటుంబాల్లో పిల్లలు సరైన పోషకాహారం లేక ఇబ్బందులు పడుతున్న వాస్తవాన్ని గమనించాలి. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఒక గుడ్డు వారి శారీరక, మానసిక అభివృద్ధికి కీలకంగా మారుతోంది. అటువంటి అవసరాన్ని ఎగతాళి చేయడం అంటే పేదల ఆరోగ్య హక్కులను తక్కువ చేసి చూడటమే అని అన్నారు. ాప్రజా వక్తగా గరుకపాటి ఉన్న బాధ్యత ఎంతో గొప్పది. కానీ ఆ బాధ్యతను విస్మరించి పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు.ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో గందరగోళాన్ని సృష్టించి పేదల సంక్షేమ పథకాలపై అనవసర అనుమానాలు కలిగిస్తాయని అన్నారు.ఆర్టికల్ 47 ప్రకారం ప్రజల పోషకాహారం మెరుగుపరచడం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యతగా పేర్కొనబడింది. గరుకపాటి నరసింహరావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసయాహరించుకోవాలని,పేద విద్యార్థులను అవమానించిన వ్యాఖ్యలకు ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పేద పిల్లల ఆకలి, ఆరోగ్యం, గౌరవంపై ఎగతాళి చేసే ఎవరి వ్యాఖ్యలనైనా బీఎస్.ఎస్ ప్రతిఘటిస్తుదని హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

### క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జనార్




హైదరాబాద్, **మార్చి 23 ప్రజావినికిడి**
క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷–గ్గ్÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించుకొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷–గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్గ్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷–లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రొడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

### ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

### తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 23 ప్రజావినికిడి** రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. . ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

------

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

### వారి బకాయల చెల్లింపులో నిర్లక్ష్యం -అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్



**హైదరాబాద్, మార్చి 23 ప్రజావినికిడి**
ప్రభుత్వ ఉద్యోగలు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా , కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

### నోటీసులు జారీ చేసిన హైకోర్టు

హైదరాబాద్, **మార్చి 23 ప్రజావినికిడి**




: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.




# ఉక్కు శకం

### అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన



## బాబు విజన్ వల్లే పెట్టుబడులు

**అనకాపల్లి, మార్చి 23 ప్రజావినికిడి**
ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు.అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రవతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తా అవకాశాలు లభిస్తాయన్నారు. 'ఆర్సెలార్ స్టీల్ఎ÷–లాంట్ పెట్టుబడులు మాలో విశ్వాసాన్ని పెంచాయి. పెట్టుబడులు రావాలంటే దార్శనికత ఉన్న నేత కావాలని ఎన్నికల్లో చెప్పాను. లక్ష్మీ మిత్తల్‌ను ఒప్పించి పెట్టుబడులు తీసుకురావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం. రాజకీయ ధురంధరుడు చంద్రబాబు వల్లే పెట్టుబడులు వస్తున్నాయి. అదే విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా చెప్పారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ఎ÷–లాంట్ ఏర్పాటు కాబోతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని 2019లోనే ఆదిత్య మిట్టల్‌ను కోరామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే స్టీల్ఎ÷–లాంట్ కోసం ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానమన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ప్రపంచ పటంలో అనకాపల్లి ఉంటుందని వెల్లడించారు. ఎ÷–లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. పెట్టుబడిదారుల్లో సీఎం చంద్రబాబు విశ్వాసం నింపారని, ప్లాంట్‌కు కేంద్రమంత్రి కుమారస్వామి వేగంగా అనుమతులు ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనే ఏపీ ప్రజలకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడంటూ ప్రశంసించారు. నారా లోకేశ్ మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉక్కు రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. విశాఖ ఉక్కును ఆర్థికంగా ఆదుకున్నామని వెల్లడించారు. చంద్రబాబు శ్రద్ధ, చొరవతో ఏపీ శరవేగంగా దూసుకుపోతోందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల ఏపీ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థికంగా మద్దతిచ్చాం. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి పెంచేలా చర్యలు చేపట్టాం అని అన్నారు.

# ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

**అమరావతి మార్చి 23 ప్రజావినికిడి**
రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించగా.. దీనిని 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించారు.

నిలిచిపోయిన శ్రీకాకుళం - కాకినాడ పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. వాణిజ్య రంగంలో సహజ



వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 'నేచురల్ గ్యాస్ పాలసీ'ని వచ్చే కేబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.

### పంట నష్టంపై మార్చి 26లోగా నివేదిక

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26వ తేదీలోగా పంట నష్టంపై పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

### పాలనలో టెక్నాలజీ వినియోగంపై ప్రశంస

టెక్నాలజీ వినియోగంతో అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యే నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ మెరుగుపడిందని, భక్తుల నిరీక్షణ సమయం తగ్గి దాదాపు 20 శాతం అదనపు దర్శనాలు సాధ్యమయ్యాయని వివరించారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రసాదం నాణ్యత పెరిగిందని, భక్తులు, శ్రీవారి సేవకుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా మెరుగైన ప్రజా సేవల కోసం ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచేలా చూడాలని, ఇందుకు పొరుగు రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచాలని, ప్రభుత్వ శాఖలు డేటాను సమర్థంగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి

**అమరావతి మార్చి 23 ప్రజావినికిడి**
తమ కుటుంబ ఆస్తుల వివాదంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. తన సోదరుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి వైఎస్ విజయమ్మ విడుదల చేసిన లేఖలోని ప్రతి అక్షరం నిజమని, దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. సోమవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం

వివేకానంద రెడ్డిది హత్య అని తాను నిజం మాట్లాడటమే నేరమైందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "నిజం చెప్పినందుకే నాపై ఇంతగా విరుచుకుపడుతున్నారు. వివేకా హత్య కేసులో సాక్షి మీడియా ఏడు గంటల పాటు గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేసిందో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు లేదు. దానికి సమాధానం చెప్పాల్సింది అవినాష్ రెడ్డి, సాక్షిని నడుపుతున్న భారతీ రెడ్డి. ఆ విషయంపై మాట్లాడలేక, ఆస్తులంటూ కొత్త వివాదాన్ని సృష్టిస్తున్నారు," అని షర్మిల విమర్శించారు.
తాను ఆస్తుల కోసం పాకులాడుతున్నట్టు, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఒకవేళ అదే తన అజెండా అయితే తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పార్టీ పెట్టేదాన్నని స్పష్టం చేశారు. జగన్‌తో తాను సంతకం చేసిన ఎంఓయూ పత్రాలను ఇన్నాళ్లూ కోర్టుకు సమర్పించలేదని, కేవలం



జగన్ తన తల్లిపై కేసు వేయడం వల్లే ఆ పత్రాలు బయటకు వచ్చాయని వివరించారు.

### విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి

తన తల్లి విజయమ్మ విడుదల చేసిన లేఖపై వైసీపీ సైతాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని షర్మిల తిప్పికొట్టారు. "విజయమ్మ అంటే రాజశేఖర్ రెడ్డి గారిలో సగం. ఆయన ఆశయాలకు సజీవ రూపం. అలాంటి వ్యక్తి, నలుగురు బిడ్డలకు ఆస్తి సమానంగా పంచాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశమని, జగన్ అన్యాయం చేస్తున్నాడని లేఖలో స్పష్టంగా రాశారు. ఈ గోబెల్స్ ప్రచారం ఆపాలని కూడా చెప్పారు. ఇకనైనా డీసెన్సీ ఉన్నవాళ్లు ఎవరూ ఈ విషయం మాట్లాడరు. ఇంకా మాట్లాడుతున్నారంటే, మొరగడం కుక్కల నైజం అనుకోవాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ లేఖలోని సంతకం తన తల్లిది కాదని, ఒత్తిడితో పెట్టించానని వైసీపీ ప్రచారం చేస్తోందని, నిజంగానే ఆ సంతకం ఆమెది కాకపోతే విజయమ్మే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జగన్ అయినా తన తల్లితో మాట్లాడించి నిజానిజాలు చెప్పించొచ్చు కదా అని నిలదీశారు.

### దమ్ముంటే జగనే మాట్లాడాలి


ఈ ఆస్తుల వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిపై మాట్లాడాల్సింది జగన్మోహన్ రెడ్డి అని షర్మిల అన్నారు. "ఇది జగన్ వ్యక్తిగత, ఆస్తులకు సంబంధించిన విషయం. దీనిపై ఆయన పార్టీ నేతల చేత, సోషల్ మీడియా సైన్యం చేత ఎందుకు మాట్లాడిస్తున్నారు? రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశం, ఇద్దరం కలిసి సంతకాలు చేసిన ఎంఓయూ గురించి తెలిసిన జగన్ మాట్లాడాలి కదా? అంటే, ఆయనకు మాట్లాడే దమ్ము లేక ఇతరుల వెనుక దాక్కుంటున్నారని అనుకోవాలా?" అని షర్మిల ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక హోదాను, పోలవరాన్ని తాకట్టు పెట్టి మోదీకి దత్తపుత్రుడిగా మారింది జగనేనని, తాను కాదని ఆమె ఆరోపించారు.

### వైసీపీ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు


రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసమే తాను, తన తల్లి రాజకీయాల్లో ఉన్నామని, జగన్‌లా స్వార్థ రాజకీయాలు చేయడం లేదని షర్మిల అన్నారు. ఫ్రంట్ పేజీలో రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో వేసుకుని సత్యమేవ జయతే అని చెప్పుకునే సాక్షి పత్రికకు నిజం పట్ల గౌరవం లేదని విమర్శించారు. జగన్‌కు నిజం వైపు నిలబడే ధైర్యం లేకపోవడం వల్లే తన పార్టీలోని నాయకులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాళ్లను నాయకులు అనాలో, కుక్కలు అనాలో మీరే అనుకోండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జగనే అని, ఆయన దర్శకత్వంలోనే ఈ నాటకం నడుస్తోందని ఆమె ఆరోపించారు.

# నిర్లక్షయం ప్రాణాలకే ప్రమాదం

## క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి




**మార్చి 23 ప్రజావినికిడి**
ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్ల ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం



కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది. క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి.

సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

## డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం

### దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం -కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, మార్చి 23 ప్రజావినికిడి**
నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

### మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి, మార్చి 23 ప్రజావినికిడి**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్‌ఆర్ రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

## వాకథాన్‌లో చైతన్యానికి కృషి

### నాపా ఆధ్వర్యంలో నేడు కెబిఆర్ పార్క్‌లో కార్యక్రమం -వ్యాధిపట్ల ప్రజలు చైతన్యవంతం కావాలని పిలుపు


**హైదరాబాద్, మార్చి 23 ప్రజావినికిడి**
మాయమైందనుకున్న క్షయ వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. చాపకింద నీరులా వ్యాప్తి చెందుతోంది. కేంద్రప్రభుత్వం కట్టడి చర్యలు తీసుకుంటున్నా, ప్రజల నిర్లక్ష్యం కారణంగా మళ్లీ వ్యాప్తిం చెందుతోంది. వ్యాధి బారిన పడ్డవారు సరిగా గుర్తించకపోవడం, వైద్యుల సలహాలు పాటించక పోవడం, సరైన చికిత్స తీసుకోక పోవడం వంటి కారణాలతో మళ్లీ వ్యాప్తి చెందుతోంది. ఈ క్రమంలో సామాజిక బాధ్యతయగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంగా ఏర్పడి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. 24న మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించబోతున్నారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా.




కె. ప్రశాంతి,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని,డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి మూడు నిముషాలకు ఇద్దరు వ్యక్తులు టిబి కారణంగా చనిపోతున్నారని, ఇది అత్యంత బాధాకరమైన విషయమని, ప్రజలు చైతన్యం కావాలని నాపా ప్రతినిదులు సూచించారు. టిబికి ఆధునికవైద్య చికిత్స అందుబాటులో ఉందని, ఇది క్యూరబుల్ అని అన్నారు. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది క్షయవ్యాధి బారినపడుతున్నారని అన్నారు. ఏళ్ళ తరబడి క్షయవ్యాధి అనేది వైద్యపరమైన చిక్కులు, సామాజిక మరియు ఆర్థిక ఇబందులు చూపుతుందని అన్నారు. ఈ క్షయవ్యాధి ప్రపంచ మరణానికి ప్రధాన కారణం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. వాడుక భాషలో టిబిగా పిలిచే క్షయ వ్యాధి వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్ధం కావాలన్నారు. తాము నిర్వహించే వాకథాన్ ప్రజల్లో చైతన్యం కలిగిస్తే అంతకు మించిన లక్ష్యం మరోటి లేదన్నారు.

## డ్రగ్స్ కేసులో 'నా కుమారుడు నిరపరాధి'

### మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**కడప, మార్చి 23 ప్రజావినికిడి:** డ్రగ్స్ కేసులో 'నా కుమారుడు నిరపరాధి' అని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు వివాదంపై కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం కడప జిల్లాలో మీడియాతో ఆయన మాట్లాడారు. తన కుమారుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ డ్రగ్స్ కేసులో చిక్కుకోవడంపై క్లారిటీ ఇచ్చారు. మొయినాబాద్ ఫాంహౌస్ ఘటనపై సుధాకర్ యాదవ్ స్పందించారు. తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి ఎంపీ మహేశ్‌కుమార్ యాదవ్ వెళ్లిన మాట నిజమేనని పుట్టా సుధాకర్ యాదవ్ అంగీకరించారు. అయితే, తన కుమారుడికి ఎలాంటి చెడు అలవాట్లు లేవని, ముఖ్యంగా డ్రగ్స్ తీసుకునే అలవాటు అస్సలు లేదని స్పష్టం చేశారు. మహేశ్ వద్ద నుంచి కనీసం బ్లడ్ శాంపిల్స్ తీసుకోకుండానే రిపోర్టులో పాజిటివ్ అని ఎలా నిర్ధారిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ధారణ పక్రియపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను తెలుగుదేశం పార్టీ అధిష్ఠానానికి సమర్పించినట్లు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెల్లడించారు. పోలీసుల విచారణ ఇంకా కొనసాగుతోందని, ఇన్వెస్టిగేషన్ ముగిశాక అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. పోలీసుల విచారణ పూర్తయిన తర్వాత, మహేశ్ నిరపరాధి అని నిరూపించే అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. టైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని టైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





# రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.




# పవన్ డబుల్ ధమాకా..

## ఒకవైపు పొలిటికల్ థ్రిల్లర్.. మరోవైపు కమర్షియల్ ఎంటర్‌టైనర్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో విజయాన్ని అందుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తుండటంతో పవన్ తన తదుపరి చిత్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆయన 33వ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. విభిన్నమైన చిత్రాల దర్శకుడు దేవా కట్టాతో పవన్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తోంది.'ప్రస్థానం', 'ఆటో నగర్ సూర్య', 'రిపబ్లిక్' వంటి సీరియస్, వాస్తవిక కథాంశాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దేవా కట్టా, ఈసారి పవన్ కోసం ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ రాజకీయ సిద్ధాంతాలు, ఆయన ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా ఈ సినిమా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే కథ లాక్ అవ్వగా, ప్రాథమిక చర్చలు కూడా పూర్తయ్యాయని అంటున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు తీయడంలో దిట్ట అయిన దేవా కట్టా దర్శకత్వంలో పవన్ నటించనున్నారనే వార్త అభిమానుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.

ఇదిలా ఉంటే... పవన్ కల్యాణ్ మరోవైపు స్టైలిష్ దర్శకుడు సురేందర్ రెడ్డితో ఓ భారీ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదొక పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ సినిమా కూడా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.




# నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

**ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి**

**గాయని మంగ్లీ ప్రకటన విడుదల**

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

## 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే దయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు.ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613